ఖోఖో క్రీడాకారులకు చీమకుర్తి లైన్స్ క్లబ్ చేయూత

విశాలాంధ్ర- చీమకుర్తి : జాతీయస్థాయి 44వ కోకో క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు చీమకుర్తి లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి జవహర్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. జనవరి 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు బెంగళూరు లో జరిగే జాతీయస్థాయి కోకో పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున బాలబాలికలు పాల్గొంటారు. పాల్గొని బాలబాలికలకు టీషర్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోకో ప్రధాన కార్యదర్శి కరిచేటి హనుమంతరావు, విద్యా కమిటీ చైర్మన్ చలవాది రమేష్, లయన్స్ క్లబ్ కార్యదర్శి అంజిరెడ్డి సీనియర్ కోకో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

50శాతం రాయితీపై పురుగు మందులు

విశాలాంధ్ర- కురిచేడు : మండలంలో పెద్దవర గ్రామంలో కంది పంటలు వేసిన రైతులకు జాతీయ ఆహార భద్రత మరియు పోషక మిషన్ పథకంలో భాగంగా 50శాతం రాయితీపై పురుగు మందులు, జింక్ సల్ఫేట్ రైతులకు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ముందుగా కంది వేసిన రైతులతో సమావేశం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం కంది పంట పూత మరియు పిందె దశలో ఉందని ఈ దశలో కాయ ఈగ, మరూక మచ్చల పురుగు రాకుండా ఉండడానికి ముందు జాగ్రత్త చర్యగా వేప నూనె పిచికారి చేసుకోవాలని తెలియజేశారు, పంటలో ఎక్కడన్నా మరూక మచ్చల పురుగు, కాయ ఈగను కు మందులను పిచికారి చేయవలెనని తెలియజేశారు. కంది పంటను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.రవికాంత్ గ్రామ వ్యవసాయ సహాయకురాలు డి.హారిక, గ్రామంలోని రైతులు పాల్గొనడం జరిగింది.

ప్రైమ్ 23 ఫిట్‌నెస్ జిమ్‌ను ప్రారంభించిన 'దద్దాల'

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ, కెనరా బ్యాంకు పైన కందుకూర్ రోడ్డు నందు పరికూటి మహేష్ రెడ్డి, కారం శెట్టి దీపక్‌లు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైమ్ 23 ఫిట్నెస్ జిమ్ ను వైయస్ఆర్‌సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రారంభోత్సవం చేశారు. ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. దైనందిన జీవితంలో శారీరకంగా, మానసికంగా చురుగ్గా ఉండేందుకు ప్రతిరోజూ వ్యాయామం తప్పనిసరి అన్నారు.అనంతరం నిర్వహకులు ఇంచార్జి దద్దాల నారాయణను దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, ఓకే రెడ్డి, కటికల వెంకట రత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, రామణబోయిన శ్రీనివాసులు, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, పలుకూరి భాస్కర్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, చింతకుంట్ల కిషోర్ బాబు, దరిశి సుబ్రహ్మణ్యం, దరిశి ఫణి కుమార్, భూమిరెడ్డి కొండారెడ్డి, మూలే రాజశేఖర్ రెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి, గుమ్మ మాస్ తిరుపతి, బోయల రామకృష్ణారెడ్డి, షేక్ కరీం,గొంట్ల మల్లికార్జున గుప్త తదితరులు పాల్గొన్నారు.

'విశాలాంధ్ర' క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కందుల ఆవిష్కరణ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : విశాలాంధ్ర జాతీయ తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ మండలంలోని గార్లదిన్నె గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మార్కాపురంఎమ్మెల్యే నారాయణరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ విశాలాంధ్ర జాతీయ తెలుగు దినపత్రిక 1952లో ప్రారంభమై నేటి వరకు దిగ్విజయంగా ప్రజల సమస్యలపై ప్రజల పక్షాన నిలిచిందని కొనియాడారు. ఈ సందర్భంగా 'విశాలాంధ్ర'కు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు, పొదిలి ఏఎంసిచైర్మన్ ఇమాంస, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జవ్వాజి భాషపతి నాయుడు, కుందూరు కాశిరెడ్డి, తెలుగు యువత నాయకులు పెరిక.సుక్కు దేవ్ మొవ్వ కాటమరాజు పరిటాల సుబ్బయ్య తాతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి కోడె గురవయ్య అంకాల రోశయ్య జవ్వాజి కాశయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

50 కుటుంబాలు టీడీపీలో చేరిక

సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గార్లదిన్నె గ్రామంలో సోమవారం జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమానికి విచ్చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో గార్లదిన్నె గ్రామానికి చెందిన మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి జవాజి భాషపతి నాయుడు వెలుగొండ ఆలయ చైర్మన్ కుందూరు కాశిరెడ్డిల ఆధ్వర్యంలో గార్లదిన్నె గ్రామానికి చెందిన 30 కుటుంబాల వారు వైసీపీ నుంచి ఎమ్మెల్యే కందుల సమక్షంలో టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వెలిగండ్ల గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు తెలుగు యువత ఉపాధ్యక్షుడు పిల్లి బ్రహ్మారెడ్డి చిలకల బ్రహ్మారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పాతకోట బసవ రెడ్డిల ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు వైసీపీ నుంచి టిడిపిలోకి ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పచ్చ కండువాలు కప్పి నారాయణరెడ్డి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గొట్లగట్టు విద్యార్థికి ద్వితీయ బహుమతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కే.కావ్య తిరుపతిలో రాష్ట్ర స్థాయిలో జరిగిన కౌశల్ పోటీల్లో ద్వితీయ బహుమతి 5000 నగదు బహుమతి ప్రశంస పత్రం అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.ఆది నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పోటీల్లో రెండవ బహుమతి సాధించిన కావ్యకు, అందుకు కృషి చేసిన ఇగ్నోసియస్ సైన్స్ ఉపాధ్యాయురాలు జిఎం కృపావరం, జి సరోజినీలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదినారాయణ సీనియర్ ఉపాధ్యాయులు నారాయణ ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

జర్నలిస్టులకు బూచేపల్లి నూతన సంవత్సర కానుక

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే వైసిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దర్శి నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, యూట్యూబ్ ఛానల్స్, పిడిఎఫ్ పేపర్ జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకను ఆయన ప్రతినిధి సంధిరెడ్డి నరేందర్ రెడ్డి అందజేశారు.

మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్

4 నియోజకవర్గాలతో మార్కాపురం జిల్లా ఏర్పాటు

6 నియోజకర్గాలతో 'ప్రకాశం'

- మార్కాపురం జిల్లాలో యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం
- ప్రకాశం జిల్లాలో అద్దంకి, దర్శి సంతనూతలపాడు, కొండేపి, కందుకూరు, ఒంగోలు
- 31న నోటిఫికేషన్, 1 నుంచి కొత్త పాలన
- కూటమి ప్రభుత్వం నిర్ణయంపై హర్షం
- మార్కాపురంలో సంబరాలు
- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం
- బాణసంచా పేల్చిన టీడీపీ శ్రేణులు
- మార్కాపురం జిల్లా ఏర్పాటుపై హర్షం
- వ్యక్తం చేస్తున్న పశ్చిమ ప్రాంత వాసులు
- అద్దంకి కందుకూరు ప్రకాశంలో విలీనంపై హర్షాతిరేకాలు



విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :
పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నాలుగు జిల్లాలను ఏర్పాటు చేయడంతో పాటు పలు నూతన రెవెన్యూ డివిజన్లు పలు మండలాల మార్పులు, చేర్పులపై కీలకనిర్ణయం తీసుకుంది. ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలను కలిపి మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటుకు సోమవారం జరిగిన మంత్రివర్గంలో ఆమోదించారు. అదే విధంగా బాపట్ల జిల్లాలో ఉన్న అద్దంకి నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో ఉన్న కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో విలీనం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నూతన జిల్లాల ఏర్పాటు సమయంలో ఒంగోలుకు దగ్గరగా ఉన్న అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లాలోని ఒంగోలు దగ్గర ఉన్న కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపిన విషయం విదితమే. దీంతో ఆయా నియోజకవర్గాల్లోని ప్రజలు తీవ్రస్థాయిలో వ్యతిరేకించారు. అయినప్పటికీ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయంలో ఎలాంటి మార్పు లేకపోవడంతో అద్దంకి, కందుకూరు, బాపట్ల నెల్లూరులోనే కొనసాగుతూ వచ్చాయి. 2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పశ్చిమ ప్రాంత వాసుల కల అయిన మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పాటు అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో కలుపుతానని ఎన్నికల ప్రచారంలో సీఎం హామీ ఇచ్చారు. అనుకున్నట్లే 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం జిల్లాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా నాలుగు జిల్లాలతో కూడిన మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు అటు అద్దంకి, ఇటు కందుకూరును ప్రకాశం జిల్లాలో విలీనం చేశారు. దీంతో కూటమి ప్రభుత్వంపై ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు కురిచేడు, దొనకొండ మండలాలను మార్కాపురం జిల్లాలో కలుపుతారని, పొదిలి మండలాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతారని ఊహాగానాలు వినిపించాయి. పెద్ద ఎత్తునచర్చ జరిగింది. వీటన్నింటికి తెర దించుతూ సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల పునర్విభజనలో భాగంగా కీలకనిర్ణయాలు తీసుకున్నారు. దొనకొండ, కురిచేడును కదిలించకుండా దర్శి నియోజకవర్గంలోనే ఉంచి కొత్తగా ఏర్పడనున్న అద్దంకి రెవెన్యూ డివిజన్‌లోకి కలిపారు. అదే విధంగా పొదిలిని మార్కాపురం నియోజకవర్గంలోనే ఉంచారు. మొత్తం మీద ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంతో పశ్చిమ ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుతో ఆ ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుందని పరిపాలన సౌలభ్యం సులభతరంగా ఉంటుందని, ప్రజలకు జిల్లా కేంద్రం అందుబాటులో ఉంటుందన్న ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీంతో సోమవారం తెలుగుదేశం పార్టీ నేతలు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు. సోమవారం జరిగిన క్యాబినేట్ సమావేశంలో జిల్లాల పునర్విభజనపై ఆమోదించిన అంశాలను 31న నోటిఫికేషన్ ఇచ్చి 1వ తేదీ నుంచి కొత్త సంవత్సరం, కొత్త జిల్లా కొత్త పాలన జరుగుతుందని విలేకరుల సమావేశంలో రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ పౌరసరఫరాల శాఖా మంత్రి మనోహర్ నాయుడు అధికారికంగా వెల్లడించారు.

ప్రజా వేదికగా టీడీపీ కార్యాలయం ఉపయోగపడాలి

- నిరంతరం కార్యాలయం నుండి సేవలందించాలి
- కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం
- ఎమ్మెల్యే డాక్టర్ 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : నిరంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజావేదికగా సమస్యలు తెలుసుకుని సేవలందించే విధంగా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండల కేంద్రమైన పామూరు పట్టణంలోని నెల్లూరు రోడ్డు లో బ్రైట్ వైద్యశాలకు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంను ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. టిడిపి మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ లక్ష్యంగా కృషి చేయడం జరుగుతున్నదన్నారు. స్వలాభాల కోసం పాకులాడకుండా పనిచేసే కార్యకర్తలను పార్టీ తప్పకుండా గుర్తిస్తుందిన్నారు. రాబోయే ఎన్నికలకు అభివృద్ధిని చూపించి ఓట్లు అడగటమే మన కర్తవ్యం. ఆ విధముగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనం చేసే కార్యక్రమాల ద్వారా అధిష్టానం గుర్తించి అభివృద్ధికి నిధులు, పదవులు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి మాజీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్లు ముబీన మౌలాలి, నరసింగ సాంబయ్య, మన్నం రమణయ్య, మాజీ సర్పంచులు డివి మనోహర్, సోమిశెట్టి వెంకటనారాయణ, కావిటి సుబ్బయ్య,ఇరి కోటి రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు పాలపర్తి రమణయ్య, బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకట రమణయ్య, జనసేన నాయకులు రహీముల్లా తదితరులు పాల్గొన్నారు.

21 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండల కేంద్రమైన పామూరు పట్టణానికి చెందిన పంచాయతీ వార్డు మెంబర్ ఓగురి బుజ్జమ్మ 21 కుటుంబాలతో కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండవల కప్పి సాధారణంగా పార్టీలోకి ఉగ్ర నరసింహారెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పాత, కొత్త కలయికలతో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలన్నారు. కష్టించి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండ తప్పకుండా ఉంటుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పాత కొత్త కలయికలతో విజయాలు సాధించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను, సూపర్ సిక్స్ పథకాలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసంను సరిచేసి రాష్ట్ర ప్రగతిని పరుగులు పట్టించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ఇంటింటా తెలియ పరచవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూతనముగా పార్టీలో చేరే వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ నరసింహారెడ్డి చేపడుతున్న అభివృద్ధికి, సంక్షేమానికి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఓగూరి ఏడుకొండలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గొల్ల నరసింహారావు, ఏఎంసి చైర్మన్ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, నీటి సంఘం అధ్యక్షులు పాలపర్తి రమణయ్య, ఇర్రి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌మీటర్ రీడర్ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర -ఒంగోలు : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఒంగోలు నగరంలోని మల్లయ్య లింగం భవనం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ నేడు విద్యుత్ సంస్థలో గృహాలకు వ్యాపార సంస్థలకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్.సోలార్ విద్యుత్ తీసుకొని రావటం వల్ల 20 సంవత్సరాలుగా విద్యుత్ రీడర్లుగా పనిచేస్తున్న కార్మికుల ఉపాధి దెబ్బతింటున్నదని, వారి ఉపాధి దెబ్బ తినకుండా ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను వీరి విద్య అర్హతను బట్టి వీరికి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు విధానం రద్దు పరచి ట్రెజరీ ద్వారా బ్యాంకుల ద్వారా వేతనాలు ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలు అందేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపే సిమ్ కార్డు సిస్టం స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి తమ పరిధిలోని సమస్యలు పరిష్కారంలోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుంచాల సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, నాగార్జున, మీటర్ రీడర్స్ పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ దశలో సరైన నిర్ణయాలు తీసుకోవాలి

విశాలాంధ్ర-మార్కాపురం :
కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన క్యాంపస్ విజిట్ అండ్ కెరీర్ గైడెన్స్ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, ప్రేరణాత్మకంగా, విజయవంతంగా జరిగింది. వివిధ ఇంటర్మీడియట్ కళాశాలల నుంచి వచ్చిన సుమారు 760 మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంజినీరింగ్ విద్య, భవిష్యత్ కెరీర్ అవకాశాలపై స్పష్టమైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా.వి.కృష్ణ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ మానసిక నిపుణుడు, కెరీర్ కౌన్సిలర్ అభిషేక్ సింగంశెట్టి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశ విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన మలుపు అని పేర్కొన్నారు. ఈ దశలో తీసుకునే నిర్ణయాలే భవిష్యత్‌లో వారి విజయం లేదా వైఫల్యాలను నిర్ణయిస్తాయని స్పష్టం చేశారు. కెరీర్ ఎంపికలో కేవలం మార్కులు, ఇతరుల ఒత్తిడి లేదా ట్రెండ్స్‌ను మాత్రమే ఆధారంగా తీసుకోవద్దని, బదులుగా ఈ అంశాలను లోతుగా పరిశీలించాలని సూచించారు. నిజంగా నచ్చే రంగాన్ని ఎంచుకుంటేనే దీర్ఘకాలిక విజయానికి బాట వేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక ప్రతిభ కలిగి ఉంటాడని, దానిని గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మాత్రమే కాకుండా రాబోయే 10-15 సంవత్సరాల్లో ఆ రంగానికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలించాలన్నారు. ఒత్తిడి, వైఫల్యాలను ఎదుర్కొనే ధైర్యం లేకపోతే విజయం సాధించడం కష్టమని చెప్పారు. క్రమశిక్షణ, భద్రత, అకడమిక్ మార్గదర్శనం అందించే సంస్థను ఎంచుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. పరీక్షల భయాన్ని ఎలా అధిగమించాలి, లక్ష్యాన్ని చిన్న చిన్న దశలుగా విభజించి ఎలా సాధించాలి అనే అంశాలపై విద్యార్థులకు స్పష్టమైన మార్గదర్శనం అందించారు. "తప్పులు చేయడం ఓటమి కాదు, వాటి నుంచి నేర్చుకోకపోవడమే నిజమైన ఓటమి" అని పేర్కొంటూ విద్యార్థులను ధైర్యంగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు కళాశాల ప్రిన్సిపల్ డా.వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, (స్వయంప్రతిపత్తి) ఇంజినీరింగ్ కళాశాలగా ఉన్నత విద్యా ప్రమాణాలతో ముందుకు సాగుతోందని అన్నారు. ఆధునిక ల్యాబ్స్, అను భవజ్ఞులైన అధ్యాపకులు, పరిశ్రమలతో అను సంధానమైన శిక్షణ కార్యక్రమాలు, ప్లేస్‌మెంట్ ఫోకస్ ద్వారా విద్యార్థులను భవిష్యత్‌కు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్యాంపస్ విజిట్ ద్వారా ఇంటర్మీడియట్ విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యపై స్పష్టత పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. ఎ.రంగనాయకులు, ఏ వో బి.ప్రభాకర్, ప్రోగ్రామ్ కో ఆర్డినేషన్ పాలెం అనిల్ కుమార్ పాల్గొన్నారు.

దర్శి ప్రభుత్వాసుపత్రిలో మార్చురీ గది నిర్మించాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి

విశాలాంధ్ర-దర్శి : దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ గది నిర్మించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి కోరారు. సోమవారం దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ గది నిర్మించాలని డిప్యూటీ తహసీల్దారుకు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కరుణానిధి మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన దర్శిలో ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ గది లేకపోవడం శోచనీయమన్నారు. రోడ్డు ప్రమాదాల ద్వారా, వివిధ ప్రమాదాల ద్వారా ఎవరైనా చనిపోతే పోస్టుమార్టం నిమిత్తం దర్శి ప్రభుత్వాసుపత్రికి తీసుకురావాల్సిన పరిస్థితి ఉంటుంది. ఈ క్రమంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ గదిలేక శవాలను మార్చురీ బాక్సో రేకుల కింద ఉంచడం బాధాకరమైన విషయం. చనిపోయిన బాధ్యత కుటుంబాల బంధువులు మిత్రులు వచ్చినప్పుడు వారు నానావస్తులు పడుతున్నారు. వర్షాకాలం చలికాలంలో రాత్రిపూట పడికాపులు కాస్తూ వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐదు మండలాల నుంచి ఎవరు చనిపోయిన పోస్టుమార్టం నిమిత్తం దర్శికి రావాల్సి ఉంది. గతంలో మార్చురీ గది ఉండేది అది పడిపోయిన తర్వాత దాని స్థానంలో గత 8 ఏళ్లుగా మార్చురీ గది నిర్మించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యంగా భావించాలి. ఆసుపత్రి సూపరిండెంట్ చొరవ చూపి మార్చురీ గది నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఆసుపత్రి చుట్టూ అపరిశుభ్రంగా ఉండటం ద్వారా దోమలు విపరీతంగా వస్తున్నాయని ఆయన వివరించారు. ఆసుపత్రి ఆవరణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు స్పందించి దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ గది నిర్మించాలని లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన ప్రధాన కార్యదర్శి గర్నెపూడి ప్రేమ్ కుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, సీపీఐ సీనియర్ నాయకులు కల్లూరు పెద్ద ఆంజనేయులు, కఠారికొండ గోపి తదితరులు పాల్గొన్నారు.

బాలయ్య కుటుంబానికి 'బూచేపల్లి' సంతాపం

విశాలాంధ్ర-దర్శి : దర్శి పురపాలక సంఘం పరిధి 5 వార్డుకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త యర్రగొర్ల బాలయ్య (57) అనారోగ్యంతో ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. దర్శి శాసన సభ్యులు డాక్టర్ బుచ్చేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు 5 వార్డు కౌన్సిలర్ తుల్లూరి బాబురావు 10.వేల రూపాయలఆర్థిక సహాయము అందించారు. అన్నివిధాలా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ప్రేమ్ కిషోర్ పండు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాదెండ్ల కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర - దర్శి: దర్శి మండలం, పెద్ద ఉయ్యాలవాడ గ్రామంలో టిడిపి నాయకులు నాదెండ్ల వెంకటేశ్వర్లు ఇటీవలమృతి చెందారు. సోమవారం నాదెండ్ల వెంకటేశ్వర్లు దశదిన కర్మ కార్యక్రమంలో గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత సాగర్‌లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, ఉయ్యాలవాడ గ్రామ టిడిపి నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎస్సై కమలాకర్‌కు రివార్డు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు ఎస్ఐ కే.కమలాకర్ ఫైరింగ్‌లో ప్రతిభ చాటి అవార్డు పొందారు. గత శని, ఆదివారాలలో రెండు రోజులపాటు జిల్లాలోని చీమకుర్తి వద్ద గల ఫైరింగ్ రేంజ్‌లో పోలీస్ అధికారులకు వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్ నిర్వహించారు. జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొని మంచి మెలుకువలను ఫైరింగ్ సంబంధించిన సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి ఒక్క బుల్లెట్టు కచ్చితంగా చేదించే నైపుణ్యం పొందాలని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు కోరారు. కొత్తగా వచ్చిన ఆయుధాలను పూర్తి స్థాయి తరీదు పొందుతూ అత్యవసర పరిస్థితులలో ప్రజల, ప్రభుత్వ ఆస్తులు, ధన, ప్రజల రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. ఫైరింగ్‌లో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను అభినందించి రివార్డులు ప్రకటించారు. రివార్డులు అందుకున్న వారిలో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన ముళ్ళమూరు ఎస్సై కే కమలాకర్‌ను పలువురు అభినందించారు.

పరిశ్రమల ఏర్పాటు వేగవంతం చేయండి

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర - తర్లుపాడు : పరిశ్రమల ఏర్పాటు వేగవంతం చేసి,స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. తర్లుపాడు మండలంలోని మేకలవారిపల్లి టోల్ ప్లాజా సమీపంలో ఉన్న ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్‌ను సోమవారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పార్క్‌లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి,పలు సూచనలు చేశారు. మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని, పరిశ్రమదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రాంత అభివృద్ధిలో ఎంఎస్ఎంఈ పార్క్ కీలక పాత్ర పోషిస్తుందని, దీనివల్ల తర్లుపాడు మండలంతో పాటు మార్కాపురం నియోజకవర్గానికి ఆర్థికంగా లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ నూతన క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

విశాలాంధ్ర - బేస్తవారిపేట : ఏపీటీఎఫ్ 2026 నూతన క్యాలెండర్, డైరీలను మండల విద్యాశాఖాధికారి ఎన్ మధుసూదన రెడ్డి స్థానిక ఎంఈఓ కార్యాలయ ఆవరణలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీటీఎఫ్ అధ్యక్షులు ఎం. హరిబాబులు రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్ వరప్రసాద రావు, ఉపాధ్యక్షులు ఎన్ సీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ నారాయణ రెడ్డి, పూర్వ ప్రధాన కార్యదర్శులు వెంకట రామయ్య, మద్దిలేటి, కే నాగేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్‌లో ఎంపీడీవో తనిఖీ

విశాలాంధ్ర-కనిగిరి : జెడ్పీ హెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల నందు కనిగిరి షేక్ ఖాదర్ వలీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయులతో పదవ తరగతివిద్యార్థులు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వాటిని గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉన్న సామర్థ్యాన్ని యూనిట్ టెస్టులలో, మార్కులు గురించి వాకబు చేసి కొన్ని సూచనలు చేశారు. పాఠశాల మధ్యాహ్నం భోజనముకు సంబంధించిన స్టాక్ గురించి తనిఖీ చేయడం, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనము చేసి, సంతృప్తికరంగా ఉందని తెలుపుతూ రోజు మధ్యాహ్న భోజనం ఇలానే ఉంటుందా అని విద్యార్థులను అడిగితెలుసుకు న్నారు. మరుగు దొడ్లు పరిశీలించి రోజు శుభ్రపరచాలని పరిసరాలు ఎప్పటి కప్పుడు పరిశుభ్రం గా ఉంచాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు కాలువ విజయలక్ష్మి, పాఠశాల యొక్క పరిసరాలు మధ్యాహ్న భోజనం సంబంధించిన స్టాక్ వివరాలు ఎంపీడీవోకు వివరించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఐదుగురికి జరిమానా, జైలు

విశాలాంధ్ర - బేస్తవారిపేట : బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఐచర్ లారీ నడుపుతూ ఒకరు, బైక్ నడుపుతూ మరో నలుగురు వ్యక్తులు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా, సదరు 5 మందిని ఎస్ ఐ రవీంద్రారెడ్డి గిద్దలూరు ఏజేఎఫ్ సీఎం కోర్టులో హాజరుపరచగా కోర్టు జడ్జి కె.భరత్ చంద్ర ఐచర్ తొలిన వ్యక్తికి 34 రోజులు జైలు శిక్ష, రూ.10,000లు జరిమానా, బైకు నడిపిన వ్యక్తులకు ఒక్కొకరికి 12 రోజులు, 13 రోజులు, 15 రోజులు, 13 రోజులు జైలు శిక్ష, రూ.10,000 జరిమానా విధించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

ఆశాజనకంగా కంది సాగు

విశాలాంధ్ర-ముండ్లమూరు : కంది పైరు ఆశాజనకంగా ఉండడంతో దిగుబడులు మెరుగ్గా ఉంటాయిని రైతులు తెలుపుతున్నారు. మండలంలో చాలామంది రైతులు ఖరీఫ్‌లో కంది సాగు చేశారు. ప్రస్తుతం కంది మొక్కలు పూత పిండ దశలో ఉండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం రైతులు కంది పంట తక్కువగా సాగు చేశారు. ఏడాది మండలంలో 2046 ఎకరాలలో కంది పంట సాగు చేశారు. మెట్ట పైర్లకు అవసరమైన సమయంలో వర్షం కురవడంతో కంది సాగు ఊపందుకుంది. ప్రస్తుతం కంది మొక్కలు ఏపుగా పెరిగి అవి పూత పిండ దశలో ఉండడంతో మంచి దిగుబడులు వస్తాయని రైతులు భావిస్తున్నారు. గత 20 రోజులుగా వాతావరణంలో మార్పులు ఏర్పడ్డాయి. పురుగు సోకితే కంది పూత పిందె రాలి పోతుందని రైతులు తల్లడిల్లి పోతున్నారు.

రైతన్నను రాజును చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : రైతును రాజును చేయడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలములోని గార్లదిన్నె గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అధికారులను రైతుల వద్దకు పంపి వ్యవసాయ అభివృద్ధికి ఏమి అవసరము వారిని అడిగి తెలుసుకుని వాటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. నూతన వ్యవసాయ సాగుకు రాయితీపై వ్యవసాయ పరికరాలను అందజేస్తుందని పండ్ల తోటల పెంపకానికి ఎక్కువ సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తుందని పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడులు పొందేందుకు వారికి సూచనలు సలహాలు అందజేయడం జరుగుతుందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని గుర్తు చేశారు. మార్కాపురం జిల్లా అయితే యువతకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కలిగి పిల్లలు భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. గత వైసిపి పాలకులు వెలుగొండ ప్రాజెక్టు పూర్తికాకుండానే ఎన్నికలకు కోసం ప్రారంభించి పశ్చిమ ప్రాంత ప్రజలను మోసం చేసిందని మెడికల్ కాలేజీలపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దన్నారు. సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గార్లదిన్నె గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను గురించి వివరించారు. కార్యక్రమానికి టిడిపి అధ్యక్షుడు ఏం బాబురావు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కందులకు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి జవాజి భాష్పత్తి నాయుడు కుందూరు కాశిరెడ్డి ఆధ్వర్యంలో మహిళలు హారతులు పట్టి నాయకులు కార్యకర్తలు ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. సీఎం జిందాబాద్ కందుల నాయకత్వం వర్థిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పొదిలి ఏఎంసీల చైర్మన్లు ఎం వెంకటరెడ్డి సయ్యద్ ఇమాంస తెలుగు యువత నాయకులు పెరికేసుకుదేవ్ ముప్పా కాటంరాజు తాతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి పరిటాల సుబ్బయ్య తెలుగు యువత ఉపాధ్యక్షుడు పిల్లి బ్రహ్మారెడ్డి బీసీ సెల్ నాయకుడు అంకాల రోశయ్య కోడె గురవయ్య భీమాంజనేయరెడ్డి వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు, ఎంపీడీవో డి ఈశ్వరమ్మ పంచాయతీ కార్యదర్శి రామ్ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

సీపీఐ పోరాటాలతోనే పేదల సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : సీపీఐ పోరాటాలతోనే పేద ప్రజల సమస్యలు పరిష్కారం జరుగుతున్నాయని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.వి కృష్ణ గౌడ్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, చైతన్య నగర్‌లో సత్యమాచారీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ 1925లో స్థాపితమైన భారత కమ్యూనిస్టు పార్టీ, బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించింది. అనంతరం భూసంస్కరణలు, కార్మిక చట్టాలు, ప్రజాస్వామ్య హక్కులు, లౌకికత్వ పరిరక్షణ కోసం నిరంతరం ఉద్యమించింది. ప్రజల పక్షాన నిలబడి త్యాగాలు చేసిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అని అన్నారు. నేటి కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశ సంపదను కొద్ది మంది చేతుల్లో కేంద్రీకరిస్తూ, కార్మిక హక్కులను కాలరాస్తోంది. ఉపాధి హామీ పథకం నిర్వీర్యం, ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతులకు గిట్టుబాటు ధరల లేమి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి చర్యలు ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజా సమస్యలను విస్మరించి, సంక్షేమ హామీల అమలులో విఫలమవుతున్నాయని ఆరోపించింది. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో సరైన చర్యలు లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఈ శతజయంతి సందర్భంగా సీపీఐ మరింత బలంగా ప్రజల మధ్యకు వెళ్లి, ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసి, సామాజిక న్యాయం, సమానత్వం, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ర్యక్రమంలో నక్కా తిరుపతయ్య, పూర్ణకంటి తిరుమలయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, శ్రీను, నాగలింగం, మురళి, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర - ఒంగోలు : చలి పులి వేధిస్తున్న ఈ సమయంలో ఎంతో జాగ్రత్తగా ఇంట్లో ఉన్న వారికి సైతం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అలాంటిది నివాస గృహం లేక రోడ్డు పక్కన షాపుల వసారాల్లో డివైడర్లపై ఆలయాల ముంగిట పడుకొని చలికి, దోమల బారినబడి ఇబ్బందులు పడుతున్న అనాధలు అభాగ్యులకు ఆసరాగా ఫ్యామిలీ క్లబ్ 54వ మాస సేవా కార్యక్రమంగా మంచి రగ్గు, పండ్లు మంచినీరు ఒక కిట్టుగా చేసి ఫ్యామిలీ క్లబ్ సభ్యులం నగరంలోని అన్ని వైపులకు వెళ్లి పారిశుధ్య కార్మికులకు, అనాధలు అభాగ్యులకు అందించడం జరిగిందని ఫ్యామిలీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పొట్టి వీర రాఘవరావు తెలిపారు. సోమవారం ఉదయం సంతపేట, సాకేత ధామం నుంచి బయలుదేరిన ఫ్యామిలీ క్లబ్ సభ్యులు రైలు పేట, కలెక్టరేట్ చర్చ్ సెంటర్ కేశవస్వామి పేట, లాయరు పేట, అద్దంకి బస్టాండ్ మరియు నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉంటున్న, పారిశుధ్య కార్మికులకు, అనాధలు అభాగ్యులకు రగ్గుతో కూడిన కిట్టును అందించారు. ఫ్యామిలీ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ కుటుంబ స్నేహితులందరం కలిసి ఫ్యామిలీ క్లబ్ ను స్థాపించినప్పటి నుండి ప్రతినెల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిరంతర నిర్విరామ సేవా కార్యక్రమాలలో భాగంగా 54వ మాసం, ఈ చలికాలంలో రగ్గులు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఫ్యామిలీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పొట్టి వీర రాఘవరావు, కెవి సురేష్, కోట కిరణ్ కుమార్, నూకల రామారావు, తాళ్లూరి శ్రీనివాసరావు, తుమ్మపూడి వెంకట సత్యనారాయణ(బాబు), ఆర్ఎస్ ఫ్యాషన్స్ శ్రీనివాసరావు, కేవీ చంద్రమౌళి, చైర్మన్ పాండురంగారావు, చీదెళ్ల శ్రీహరి, ఎన్ వెంకటేశ్వరగుప్తా, బి కె వి రమేష్, పువ్వాడ విజయ్ కృష్ణ, బైసాని శ్రీనివాసరావు, సొల్లేటి రాము, మద్దాలి మధు, డాక్టర్ గురు సాయి కౌశిక్, జయ సాయి దీపక్ మిత్ర బృందం పాల్గొన్నారు.

టీడీపీలో కార్యకర్తలే..నాయకులు, సైనికులు

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలో ఉత్తమ కార్యకర్తల ప్రశంసా పత్రాలను దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ సోమవారం దర్శి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలేనని ప్రతి కార్యకర్త సైనికుని వలె పనిచేసి ప్రజల ఆశయాల కనుగుణంగా ప్రజల లక్ష్యాలకు అనుగుణంగా ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి నడిపించే ఒక మంచి క్రమశిక్షణ గల పార్టీగా మనం రూపుదిద్దుకోగలిగం. మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ఆంధ్ర రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళ వలె చేస్తున్న కృషికి ప్రతి గడపకు అందించే బాధ్యత మన కార్యకర్తలు తీసుకోవాలని అలా ప్రజల పార్టీగా ప్రజల మంచి కోసం, ప్రజల అభివృద్ధి కోసం, మన ప్రాంతా అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తితో మన నియోజకవర్గంలో 60 మంది కార్యకర్తలను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే ఏడాది 300 మంది కార్యకర్తలకు నా చేతులు మీదగా ప్రశంసా పత్రాలు అందించేందుకు ఆ విధమైన కృషి, ఆ విధమైన గుర్తింపు గ్రామ గ్రామాన కార్యకర్తల్లో ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.అనంతరం పుచ్చాలామిట్ట 19వ వార్డులో కాలువ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. హ్యాపీ ఉసలు హాయ్ మాస్టర్ లైట్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దొనకొండ, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి,దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భైరవకోన అభివృద్ధికి సహకరించాలి

కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-సి ఎస్ పురం : జిల్లాలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన పర్యాటక రంగంగా అభివృద్ధి చెందిన భైరవకోన క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి భైరవకోన ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ముప్పాళ్ళ శ్యాంసుందర్ రాజుకు సూచించారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే శ్యాంసుందర్ రాజును అలాగే కమిటీ సభ్యులను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ భైరవకోనలో పారిశుద్ధ్యం మెరుగుపడే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వీఐపీ దర్శనాలను రద్దుచేసి క్యూలైన్లలో వేసి ఉండే భక్తులకు స్వామివారి దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. తన పదవికి న్యాయం చేయాలని చైర్మన్‌కు సూచించారు. అలాగే కమిటీ సభ్యులందరూ కూడా ఆలయంలో జరిగే ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు. జలపాతం వద్ద అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే ఈవో పనితీరుపై అసహన వ్యక్తం చేశారు బాధ్యతతో పనిచేయాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముందుగా కాలభైరవ స్వామిని త్రిముఖ దుర్గా అమ్మవారిని శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, షీప్ సొసైటీ జిల్లా అధ్యక్షులు తోడేటి గోపి మాజీ ఎంపీపీ టీ పెద అల్లూరయ్య మాజీ సింగిల్ విండో అధ్యక్షులుబోయళ్ళ నారాయణరెడ్డి టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య మన్నేపల్లి శ్రీనివాసులు గుంటిమడుగు వెంకట రామరాజు జావా సుబ్బయ్య ముప్పాళ్ళ నరసింహారాజు యూనిట్ ఇన్చార్జి కే వెంకట కొండయ్యవావా శేఖర్ పెట్రోల్ బంక్ అధినేత పోకల మాలకొండయ్య రేనాటి వెంకటేశ్వర్లు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు

ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర -ఒంగోలు : ప్రజా ఉద్యమం ద్వారా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందామని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్ ఆమోదం పొందిన బిల్లును వ్యతిరేకిస్తూ సోమవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన ఈ సదస్సులో రాజ్యాంగవిరుద్ధంగా అప్రజాస్వామిక పద్ధతిలో పార్లమెంట్‌లో ఏక పక్షంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని విబిజిరామ్ జిగా మారుస్తా ఆమోదించిన తీరు పట్ల సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసి, కాంగ్రెస్, సమాజ్ వాది, ఆమ్ ఆద్మీ, ఐఎల్పి, లిబరేషన్ కాంగ్రెస్ వంటి పార్టీలకు చెందిన నేతలు కిసాన్ సంయుక్త మోర్చా,సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘం వంటి ప్రజాసంఘాలకు చెందిన నేతలు తీవ్రంగా మండి పడ్డారు. రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తూ మనువాద రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న మోడీ చర్యలను తప్పు పట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఏకపక్షంగా మార్చిందని, ఈ మార్పులు గ్రామీణ ప్రజల జీవితాలను మరింత దుర్భరంగా మారుస్తాయని తీవ్రంగా విమర్శించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించడానికి గ్రామీణ స్థాయిలో ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో ఎటువంటి చర్చలను అనుమతించకుండానే బిల్లును ఆమోదించి చట్టాన్ని స్కీమ్‌గా మార్చడం ప్రజాస్వామ్య విరుద్ధమని తీవ్రంగా మండిపడ్డారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్. నారాయణ మాట్లాడుతూ.. యూపీఏ-1 ప్రభుత్వ హయాంలో వామపక్షాల ఒత్తిడితో ఈ చట్టం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు తగ్గడం, కొనుగోలు శక్తి పెరగడం వంటి సానుకూల మార్పులు ఈ చట్టం వల్లే సాధ్యమయ్యాయని తెలిపారు. వామపక్ష పార్టీలకు చెందిన 61మంది పార్లమెంట్ సభ్యులు పదవులు త్యజించి ప్రజలకోసం సాధించిన చట్టం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆర్ మోహన్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎంఎస్ సాయి, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు, సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట శేషయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి సుదర్శన్, ఐఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, బరేషన్ కాంగ్రెస్ నాయకులు చిటితోటి శోభన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరు జయంతి బాబు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, బి రఘురామ్, వి బాలకోటయ్య, బంకా సుబ్బారావు సీనియర్ నాయకులు వై సిద్దయ్య, పెంట్యాల హనుమంతరావు, కనపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

టీడీపీ ఫ్లెక్సీ చించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కంభం : పట్టణంలోని శీలం వీధిలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీని గుర్తుతెలియని కొందరు వ్యక్తులు బ్లేడుతో చించి వేశారని తెలుగు దేశం పార్టీ మైనార్టీసెల్ నాయకుడు మొహమ్మద్ రఫీ సోమవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సమాచారం మేరకు గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిలకు క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ టీడీపీ నాయకుడు ఎన్ఆర్ఐ రఫీ, బంధుమిత్రులు శీలం వీధిలో ఫ్లెక్సీ ఏర్పాటు చేసారు. గుర్తుతెలియని కొందరు దుండగులు రాత్రికి రాత్రి బ్లేడుతో కోసినారని అందుకు వారిపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు జిలానీ, బాబు, మున్నా, అల్లాబక్ష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

వంద రోజుల ప్రణాళికను పరిశీలించిన మండల స్థాయి అధికారులు

విశాలాంధ్ర - తాళ్లూరు: మండలంలో పదవ తరగతి చదువుచున్న పాఠశాలల్లో విద్యార్థులకు ఇచ్చిన వంద రోజుల ప్రణాళికను పరిశీలించేందుకు మండల స్థాయి అధికారులను నియమించారు. అందులో భాగంగా సోమవారం ఎంపీడీఓ అజిత, ఎంఈఓ జి.సుబ్బయ్య, వ్యవసాయాధికారి ప్రసాద రావులో కస్తూరిబా పాఠశాల, శివరామపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తాళ్లూరులోని వికే ఉన్నత పాఠశాలను ఆయా అధికారులు సందర్శించి విద్యార్థులకు వంద రోజుల ప్రణళిక అమలు తీరును పరిశీలించారు. వారికి జరుగుతున్న టెస్టులను పరిశీలించి పలు సూచనలు చేసారు.

బాధిత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేత

విశాలాంధ్ర -తాళ్లూరు: తాళ్లూరుకు చెందిన ఇరువురికి సోమవారం దర్శి టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసారు. తాళ్లూరు కు చెందిన ఇడమకంటి వరలక్ష్మికి రూ. 80వేలు, కోట కోటేశ్వరమ్మకు రూ.35వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. పార్టీ తాళ్లూరు మండల అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి, ఇడమకంటి వెంకటేశ్వర రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి రాచకొండ వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి ఉత్పత్తులను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర -తాళ్లూరు: ఆరోగ్యం కోసం ఆసుపత్రుల పాలుకాకుండా మంచి ఆహార ఉత్పత్తులను వినియోగించుకోవాలని ఖర్చును తగ్గించుకోవటమే కాకుండా ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని మండల వ్యవసాయాధికారి ప్రసాద రావు కోరారు. మండల కార్యాలయాల కాంప్లెక్స్ ఆవరణలో సోమవారం ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో సాగు చేసిన కూరగాయాల పండ్ల స్టాల్స్‌ను ఏర్పాటు చేసారు. అధికారులు ప్రజలు గమనించి ప్రతి సోమవారం స్టాల్స్ ఏర్పాటు చేస్తామని వినియోగించుకోవాలని కోరారు. మండల విద్యా శాఖాధికారి జి.సుబ్బయ్య, ఎఈ హనుమంతరావు, డిప్యూటీ తహసీల్దార్ గోపాలుని ఫణీంద్ర, ఐసీఆర్ పీలు నాగేశ్వర రావు, అనంత లక్ష్మి, వాణి,కోటి రత్నం, శివ పార్వతి, నాగ సుభాషిణి పాల్గొన్నారు.

ప్రశంసపత్రం అందుకున్న ఎస్ఐ

విశాలాంధ్ర-సిఎస్ పురం : సిఎస్పురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ఐగా ఎం వెంకటేశ్వర నాయక్ విధుల్లో చేరినప్పటి నుంచి నేటి వరకు కేసులు పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించినందుకు మరియు లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ చేసినందుకుగాను ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు చేతుల మీదుగా ఒంగోలులో ప్రశంసపత్రాలు సిఎస్పురం ఎస్ఐ వెంకటేశ్వరనాయక్ అందుకున్నారు ఈ సందర్భంగా మండలంలోని పలువురు నాయకులు ప్రజలు ఎస్ఐఎం వెంకటేశ్వర్ల నాయక్‌కు అభినందనలు తెలుపుతున్నారు.

పుట్టావారిపాలెంలో గిరిజన రైతులకు శిక్షణ

విశాలాంధ్ర - సంతమాగులూరు : పుట్టావారిపాలెం (అడ్డరోడ్డు)లో అవార్డు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు ఎఫ్ఎంటీ దిండు వెంకట సుబ్బారావు ప్రకృతి సేద్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ద్రవ జీవామృతం,బీజామృతం,దశపర్ణి కషాయం,పుల్లటి మజ్జిగ,చెప ఇంగువ ద్రావణం వంటి ప్రకృతి సహజంగా లభించే ముడి సరకులతో తయారీ విధానాలను రైతులకు వివరించారు. ఈ శిక్షణలో ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ కె. ప్రసన్నకుమార్ దొర,కో-ఆర్డినేటర్ పి.నాగరాజు,సూపర్‌వైజర్ ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.రైతులు బొజ్జా రాజు,ఇల్లా కృష్ణ, పర్సా సౌరి శిక్షణలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

రేపటి నుంచి మేజర్లకు వారబందీ

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండల పరిధిలోని ఆయకట్టులో ఉన్న మేజర్ కాలువలకు ఈనెల 31వ తేదీ నుంచి వారబందీ విధిస్తున్నట్లు ఎన్నెస్పీ డీఈ లక్ష్మీనారాయణ తెలిపారు.సోమవారం ఎన్నెస్పీ కార్యాలయంలో సంతమాగులూరు, కొమ్మాలపాడం డీసీ ఛైర్మన్లు కామాను శ్రీనివాసరావు, కె.యలమందయ్య,డబ్ల్యూఏ ప్రెసిడెంట్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు మేజర్లకు రెండు రోజుల కు ఒకసారి సాగు నీటి సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు చెప్పారు.రైతులు గమనించి,తమ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్నెస్పీ ఏఈ శివన్నారాయణ,రవి,ప్రతిమ,వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ డిమాండ్

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పురపాలక సంఘంలోని కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు.సోమవారం రేపల్లె పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ సాంబశివరావును యూనియన్ నాయకులు కలిసి మున్సిపల్ కార్మికుల సమస్యలను విన్నవించారు.మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు సానుకూలంగా స్పందించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి తగు చర్యలు చేపడతామన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు రావలసిన డిఎ,పిఎఫ్ పెండింగ్ సమస్యలతో పాటు వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలని,లేనిచో ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. కొంత మంది సూపర్‌వైజర్లు మునిసిపల్ కార్మికుల పట్ల వివక్షత చూపిస్తూ తోటి కార్మికులను పలు ఇబ్బందులు గురి చేస్తున్నారని,ఇది సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేవని సూపర్వైజర్లు తమ పద్ధతి మార్చుకోవాలన్నారు.ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం క్యాబినెట్‌లో తీసుకున్న కార్మికుల పనిగంటలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటికే కార్మికులు ఎనిమిది గంటలు పనిచేస్తున్నారని, దానిని 10 గంటలకు పెంచడం వలననికార్మికులు శారీరకంగా, మానసికంగా పలు సమస్యలు ఆరోగ్యపరంగా ఎదుర్కోన వలసి వస్తుందని తక్షణం రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పని గంటలను ఉపసరించుకోవాలని,లేనిచోని ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మె ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు సింగం వాణిశ్రీ,రేపల్లె ఏరియా సీపీఐ నాయకులు కోన శ్రీనివాసరావు,జిల్లా ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పడమటి భిక్షాలు,రేపల్లె మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సీరం శెట్టి శ్రీనివాసరావు, నంబూరు సత్యం తదితరులు పాల్గొన్నారు.

నాచు మొక్కల పెంపకం విస్తారంగా పెంచాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : సముద్రంలో నాచు మొక్కల పెంపకం జిల్లాల విస్తారంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మత్స్యశాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. మత్స్యకారులకు అదనపు ఆదాయం కల్పించే దిశగా ప్రభుత్వం నాచు మొక్కల పెంపకం ప్రాజెక్టును రాష్ట్రమంతా ప్రారంభిస్తోందని కలెక్టర్ చెప్పారు.తీర ప్రాంతాలలో మత్స్యకారులకు ఆదాయ వనరుగా మారుతుందన్నారు.దీంతో మత్స్యకారులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు.యూనిట్ స్థాపనకు ప్రభుత్వమే నూరు శాతం రాయితీపై నిధులు కేటాయిస్తోందన్నారు.ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద 40శాతం రాయితీ కేంద్రం నుంచి లభిస్తుందన్నారు.మిగిలిన 60శాతం నిధులను గ్రీన్ క్లైమేట్ ఫండ్,అప్పడా ద్వారా లబ్ధిదారుడికి ఉచితంగా అందిస్తామని కలెక్టర్ చెప్పారు.తీర ప్రాంతంలోని లబ్ధిదారులు పరిపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లాలో 50 యూనిట్లు స్థాపించాలని లక్ష్యాలను నిర్దేశించిందన్నారు.చిన్నగంజాం మండలం ఏటిమెగ గ్రామంలో లబ్ధిదారులకు ఈ పథకాన్ని వర్తింపజేయడానికి అధికారికంగా ఆమోదిస్తున్నట్లు చెప్పారు.ఒక్కొక్కరికి రూ.16వేలు నగదు ఇస్తామని తెలిపారు. మత్స్యకారులు తక్షణమే యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆదాయం పొందాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో మత్స్యశాఖ జిల్లా అధికారి గాలి దేవుడు,డీఆర్‌డీఏ పీడీ లవన్న, కమిటీలోని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి భూమి కేటాయించాలి

భారీ పరిశ్రమగా సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మిస్తున్నందున భూమి త్వరగా కేటాయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.వివిధ ప్రాజెక్టుల మంజూరు,నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ,భూమి కేటాయింపులపై రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో హైబ్రిడ్ విధానంలో సమావేశం నిర్వహించారు. సౌర విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమకు నిధులు సిద్ధంగా ఉన్నందున వేగంగా భూమి కేటాయించాలని కలెక్టర్ చెప్పారు.అద్దంకి నియోజకవర్గం కింద బల్లికురవ మండలంలో 768 ఎకరాలు,మిగిలినవి సంతమాగులూరు మండలంలో భూమి గుర్తించాలన్నారు.400 మంది రైతుల నుంచి భూసేకరణ జరగాల్సి ఉండగా ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు.భూసేకరణ కొరకు రూ.120 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయని వివరించారు తద్వారా వేగంగా ఆరోగ్య కేంద్రాలు వేగంగా నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట,డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్,ఆర్డీవోలు,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య భద్రతకు భరోసా సీఎంఆర్ఎఫ్

విశాలాంధ్ర - యద్దనపూడి : పేదలకు చికిత్స అనే మాట బరువయ్యే ఈ రోజుల్లో,ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి భారీ ఆదరణగా నిలుస్తోందని మండల టీడీపీ నాయకులు కనపర్తి నాగేశ్వరరావు అన్నారు.గ్రామానికి చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను యద్దనపూడి టీడీపీ కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని సంక్షేమంపైనే ప్రధాన దృష్టి పెట్టిన ప్రభుత్వం,వైద్యం కోసం ఇబ్బంది పడే కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని,అత్యవసర ఆరోగ్య సేవలు అందించడంలో సీఎంఆర్ఎఫ్ అమూల్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. గ్రామానికి చెందిన పాలెపోగు ప్రణీత్‌కి రూ.68000,షేక్ సిరిన్‌కు కనపర్తి చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు,సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ,కొండల రాయుడు,సతీష్,గొట్టిపాటి వేణు,ముద్దన శ్రీనివాసరావు,శివరామయ్య,పాలెపోగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలపై దృష్టి సారిస్తాననీ బాపట్ల పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు రాయపాటి సీతయ్య అన్నారు.మండలంలోని పూనూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సీతయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో, తనకు ఉపాధ్యక్షుడు పదవి లభించిందని,ఆయన తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని గ్రామాలలో సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాటకొండ వరదబాబు,బత్తుల రాము,వంకాయలపాటి సుబ్బారావు,దరువూరి వీరయ్య చౌదరి,రాటకొండ కోటేశ్వరరావు, గుమ్మడి సుదీర్, తాళ్లూరి సాంబశివరావు,పెంట్యాల వీరబ్రహ్మం,కోటగిరి రామకృష్ణ, వల్లెపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నిదానంపాటలక్ష్మికు పూజ

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామంలో వెలిసిన నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గత 62 రోజులుగా ఆలయంలో అయ్యప్పలకు, భవానీలకు,శివయ్యలకు, అమ్మవారి మాలదారులకు,సద్ది కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించి,అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు,పంచామృత అభిషేకాలు, నిర్వహించారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆలయమును విద్యుత్ దీపాలతో సర్వాంగసంద్రంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు వంకాయలపాటి సుబ్బారావు, సాంబయ్య,శంకర్,శివయ్య, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని రక్షించుకోవాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ అదనపు జిల్లా జడ్జి శ్యాం బాబు ఆదేశం మేరక కర్లపాలెం మండలం అపర్ణ మెరైన్‌లో పర్యావరణ సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ దగ్గుమల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణం కాపాడే విధంగా బాధ్యత ను ప్రతి పౌరుడు కలిగి ఉండాల న్నారు.చెట్లు నాటడం, పూలను పరిరక్షించడం,నీరు గాలి నేల కాలుష్యాన్ని నివారించడం,పునరుత్పత్తి శక్తిని ప్రోత్సహించటం,వాహనాల కాలుష్యాన్ని తగ్గించటం, పరిశ్రమల వ్యర్థాలను రీసైకిల్ విధానంతో ఉపయోగించటం జరుగుతుందన్నారు.ప్రమాదాల నివారణకు శిక్షణ,అత్యవసర వైద్య సదుపాయాలు, పని చేసే సమయంలో రక్షణ పరికారాలు ధరించడం,పరిశ్రమలలో ప్రతి కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యము కల్పించడం,రెగ్యులర్ హెల్త్ చెకప్ చేయించడం,మహిళా కార్మికులకు ప్రత్యేక రక్షణ కల్పించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించాలన్నారు.సీనియర్ న్యాయవాది అయిన కంచర్ల రవిబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు కావలసినటువంటి అన్ని రక్షణలో చర్యలు ప్రతి పౌరుడు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో సతీష్ మెరైన్ హెచ్ఆర్ సరళ,పేరా లీగల్ వాలంటీర్లు,రోజ్ స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ ప్రసాద్,జైసేల్ రావు,మహిళా కార్మికులు పాల్గొన్నారు.

రీసర్వేతో భూసమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర-కొల్లూరు : భూమి హద్దుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే ప్రక్రియ ఎంతగానో దోహదపడుతుందని కొల్లూరు తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కొల్లూరు పంచాయతీ కార్యాలయంలో రీసర్వేపై ఆయన గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, నాల్గొవ విడత రీసర్వేలో భాగంగా మండలంలోని మూడు గ్రామాల్లో జనవరి 2 నుంచి రీ సర్వే ప్రక్రియ ప్రారంభం అవనుందన్నారు. కొల్లూరు, అనంతవరం, చినపులివర్రు గ్రామాల్లో చేపట్టనున్న రీ సర్వే ప్రక్రియంలో రైతులు పాలు పంచుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సిబ్బంది నోటీసులలో తెలిపిన తేదీలలో భూమి వద్దకు వచ్చి హద్దులు చూయించడంతోపాటు, దస్తావేజులు, ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం నకళ్లు అందజేయాలని కోరారు. అనంతరం కొల్లూరు ప్రధాన వీదులలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు

300 రకాల ప్రభుత్వ సేవలు

విశాలాంధ్ర - బాపట్ల : గ్రామ,మండల స్థాయిలోనూ 300 రకాల ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుతున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.జిల్లా నలుమూలల నుంచి బాధితులు కలెక్టరేట్‌కు చేరుకుని మా సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్ కు విన్నవించారు.231 అర్జీలు నమోదు అయ్యాయి. తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు.తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు హామీ ఇచ్చారు. కొన్నింటిని పరిశీలన,మరికొన్నిటిని విచారించించాలని సంబంధిత అధికారులకు పురమాయించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ముందుగా మండల స్థాయిలో తహసిల్దార్‌కు అర్జీలు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు.నిర్ణయిత గడువులోగా అక్కడ పరిష్కారం కానిపక్షంలో ఆర్డీవో కార్యాలయంలో తమ విన్నపాలను విన్నవించుకోవచ్చన్నారు.అక్కడ తమకు న్యాయం జరగకపోతే తదుపరి కలెక్టర్ కార్యాలయానికి రావచ్చన్నారు.ఈ క్రమాన్ని ప్రజలకు వివరించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను మండల స్థాయిలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే న్యాయం చేయాలన్నారు.విధి నిర్వహణలో అధికారులు నిర్లిప్తంగా ఉండరాదన్నారు.చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. మండల స్థాయిలోనే ప్రభుత్వ సేవలన్ని ప్రజలకు అందుతున్నాయనే విషయాలను వివరించాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేలా రూపొందించిన ప్రచార బోర్డులను కలెక్టర్ పరిశీలించారు.ఆర్డీవో కార్యాలయాలు,తహసిల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవోల కార్యాలయాలలో ఈ బోర్డులను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు.ప్రజలు అవగాహన పొందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట,డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్,ఉప కలెక్టర్ లవన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీపీఐ

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - రేపల్లె : భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజలకు అండ అని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వంద సంవత్సరాల ఆవిర్భావ వార్షికోత్సవాలు ముగింపు సందర్భంగా పట్టణంలో జరిగిన మీడియా సమావేశంలో తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో అలుపెరగని పోరాటాలు నిర్వహించి తెల్లదొరలను ఈ దేశం నుండి తరిమికొట్టడంలో భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తీర్మానం చేసిన విప్లవ కారా రాజకీయ పార్టీ సీపీఐ అని కొనియాడారు. అనంతరం తెల్లదొరలు పోయారు నల్లదొరలు అధికారంలోకి వచ్చారు. కూలీ చేసుకునే పేద కష్టజీవుల కోసం దున్నేవాడికే భూమి కావాలని బ్యాంకుల జాతీయకరణ కోసం ప్రాజెక్టుల నిర్మాణం కోసం 18 సంవత్సరాల ఓటు హక్కు కోసం మహిళా బిల్లును చట్టసభల్లో ప్రవేశపెట్టడంలోనూ పలు ఉద్యమాల్లో పోరాటాలలో సీపీఐ అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. ఇప్పటికీ చేస్తుందని భవిష్యత్తులో దోపిడీ ఉన్నంతకాలం అవినీతి ఉన్నంతకాలం అన్యాయం ఉన్నంతకాలం నీతి నిజాయితీలతో సమాజం సమ సమాజం స్థాపించేంత వరకు సీపీఐ జెండా ఎగురుతూ ఉంటుందన్నారు.బడుగు బలహీన వర్గాల పక్షాన అనునిత్యం పోరాటం చేస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు పోరాటాలను రూపు కల్పన చేసుకుని కార్మిక కర్షక రాజ్యం వచ్చేంతవరకు ఉద్యమాలను చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నంబూరు సత్యం,సీపీఐ సభ్యుడు జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దు

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు బాల్య వివాహాలు నిషేధ చట్టాలు వాటి గురించి అవగాహన కల్పిస్తూ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రేపల్లె పట్టణంలోని నాలుగో వార్డ్ గోవాడ వారి వీధిలో బాల్య వివాహాలు పై నిషేధం, వాటి వలన కలిగే అనర్థాలు,చట్టాలు గురించి వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలను చైతన్య పరుస్తూ ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు పారా లీగల్ వాలంటీర్లు ఆర్.శ్రీనివాసరావు, సయ్యద్ తాహిర్ అహ్మద్‌లు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.18 సంవత్సరాల నిండిన బాలికలు,21 సంవత్సరాలు నిండిన బాలురకు మాత్రమే వివాహాలు చేయవచ్చునని మైనర్లకు వివాహాలు చేస్తే చిన్న వయసులోనే చదువుకు దూరం కావటం,గర్భవతులు కావడం,సంసార జీవితం కుటుంబ భారం వలన కలిగే నష్టాలు వాటి వలన ప్రజలకు పూర్తిగా వివరించారు.బాల్య వివాహాలను పూర్తిగా నిషేధించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని,దీనిని ప్రోత్సహించిన వారు బాలిక కుటుంబ సభ్యులు బాలుర కుటుంబ సభ్యులపై ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు.అంతే కాకుండా పరిసరాలు పరిశుభ్రత వలన మనం ఎంతో ఆరోగ్యంగా ఉంటామని, అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని అప్పుడే వ్యాధులకు దూరంగా ఉండగలుగుతామని వార్డు ప్రజలకు వివరించారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతులుగా జీవించాలని నిదీని ద్వారా కుటుంబం సమాజం అభివృద్ధిలో ఉండడానికి ఎంతో దోహదపడుతుందని,ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని పారా లీగల్ వాలంటీర్లు వారికి సూచించారు.వాతావరణ కాలుష్య నియంత్రణ దానివలన మనుషులకు కలిగే నష్టాలు గురించి ప్రజలను చైతన్యవంతులు చేస్తూ కాలుష్య నియంత్రణకు మనందరం తమ వంతు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళలు,పురుషులు పాల్గొన్నారు.

శానిటేషన్ పనులు పరిశీలన

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఏల్చూరులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను సంతమాగులూరు మండల డిప్యూటీ ఎంపీడీవో శివరామకృష్ణ ప్రసాద్ సోమవారం పరిశీలించారు.గ్రామంలో ఇళ్లు,వీధుల వెంట సేకరించిన వ్యర్థాలను,చెత్తాచెదారాలను డంపింగ్ యార్డుకు తరలించాలని కార్మికులను ఆదేశించారు.అలాగే ప్రజలు కూడా చెత్త రిక్షాలలోనే వ్యర్థాలను వేయాలని సూచించారు.అనంతరం పంచాయతీ ఆఫీసులో కార్యదర్శులు పూర్ణచందు, రత్నకుమారి,సచివాలయం సిబ్బందితో కలిసి ప్రధాన రహదారి పక్కన పడవేసిన చెత్తను కార్మికులతో తొలగింపజేశారు.అలాగే రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా నెలకొల్పిన దుకాణాలు,కట్టడాల యజమానులతో మాట్లాడారు.త్వరితగతిన తొలగించాలని,లేకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని ఉప్పుటూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో క్లస్టర్ పరిధిలోని పాఠశాలలకు సోమవారం క్రీడా సామాగ్రిని అందించారు.మండల విద్యాధికారులు శివ కోటేశ్వరరావు,వెంకటరామయ్య కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక వికాసం, శరీర దృఢత్వం ఏర్పడుతుందని తెలిపారు.కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సరళాదేవి,రమాదేవి,సిఆర్పి సాయికుమార్ ఉన్నారు.

'సలగల'ను కలిసిన 'ఆలూరి'

విశాలాంధ్ర - సంతమాగులూరు : తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్ బాబును సంతమాగులూరు మండలం వెల్లలచెరువుకు చెందిన ఆ పార్టీ బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఆలూరి శ్రీనివాసరావు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా రెండో దఫా జిల్లా సారధిగా బాధ్యతలు స్వీకరించిన సలగలకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే తనకు ఉపాధ్యక్షుని పదవి వచ్చేందుకు సహకారం అందించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా బాపట్ల జిల్లాతో పాటు సంతమాగులూరులోనూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.ఆయన వెంట తెలుగు యువత నరేంద్ర,రవి ఉన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర - ఇంకొల్లు : మండలంలోని కొనికిపల్లి కట్టవారిపాలెం ఎంపీపీ పాఠశాల, గొల్లపాలెం ఎంపీపీ పాఠశాలలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో సబ్ డివిజన్ శక్తి టీమ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి శక్తి టీమ్ కానిస్టేబుల్ సుబ్బారావు అవగాహన కల్పించారు.బాల్య వివాహాల వలన కలిగే దుష్పరిణామాలు, తల్లిదండ్రుల పట్ల గౌరవంగా మెలగాల్సిన విధానం, సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించుకోవడం,రోడ్డు దాటేటప్పుడు,పాఠశాల నుండి ఇంటికి వెళ్లేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గుత్తు పదార్థాల ప్రభావం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

వ్యక్తి మృతిపై కేసు నమోదు

విశాలాంధ్ర-సంతమాగులూరు : మండల కేంద్రం సంతమాగులూరు-బల్లికురవ జంక్షన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు.మృతుడి తరఫున వెంకన్న ఫిర్యాదు మేరకు ఎస్సై పట్టాభిరామయ్య కేసు నమోదు చేసినట్లు సోమవారం తెలిపారు.ఎస్సై వివరాలు ప్రకారం ఈనెల 28న తెలంగాణలోని నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఇంటులూరుకు చెందిన రమేష్(23),శివశంకర్ ద్విచక్ర వాహనంపై నరసరావుపేట వైపు వెళుతున్నారు.అదే మార్గంలో వస్తున్న లారీ వెనుక నుంచి బైకును ఢీకొట్టింది.ఈప్రమాదంలో బైకుపై ఉన్న రమేష్,శివశంకర్ ఇద్దరూ కిందపడ్డారు.రమేష్ తీవ్రంగా గాయపడ్డారు.అతడిని నరసరావుపేటలోని ఆస్పత్రికి తరలించగా,అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

ద్విచక్ర వాహనాలు ఢీ..వృద్ధుడి మృతి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : జాతీయ రహదారిలో ఐలవరం గ్రామం వద్ద ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతిచెందాడు.గ్రామానికి చెందిన వీరంకినిసాంబశివరావు(75) ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారినిపైకి వెళుతుండగా భట్టిప్రోలు నుంచి కనగాల వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న బాజీ ఢీకొన్నారు.సాంబశివరావు అక్కడికక్కడే మృతిచెందాడు.బాజీ తలకి తీవ్రగాయం కావడంతో భట్టిప్రోలు ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స చేసి తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివయ్య తెలిపారు.

ఆంజనేయస్వామికి ఆభరణాలు అందజేత

విశాలాంధ్ర - భట్టిప్రోలు : బస్టాండు సెంటరులో ఉన్న అభయాంజనేయస్వామి ఆలయానికి దాతలు గొడవర్తి మల్లికార్జునరావు,దాసరి భాస్కరరావు,పడమటి రాజకుమారి,రామారావు,కార్తీక్ కలిసి రూ.80 వేలు విలువగల ఇత్తడి ఆభరణాలను ఆదివారం అందించారు.అర్చకులు బృందావనం సత్యనారాయణ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయనిట్రస్టీ మోర్ల ప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమానికి ప్రాధాన్యత: ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర -మార్టూరు : ప్రజా సంక్షేమం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతని ఇస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యల వింటూ తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం నినాదంతో ముందుకు సాగుతుందన్నారు.ప్రజలకు సుపరిపాలన అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నట్లు వెల్లడించారు.గత ఐదేళ్లు అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.నిప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రైతులకు అవసరమైన సాగునీరు,ఎరువులు సకాలంలో అందిస్తూ,అన్నదాతలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు.

సుష్మకు సన్మానం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని సంగుపాలెం గ్రామానికి చెందిన ఆనంద్ డాక్టర్ ఆర్.ఎం.పి కుమార్తె కుమారి తమలపాకుల సుష్మ విశాఖ పట్నంలోని ఎన్నారై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఎంబీబీఎస్ విద్యాభ్యాసం చేస్తూ మైక్రో బయాలజీ విభాగంలో నిర్వహించిన పోటీలో అత్యధిక మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు.ఈ ప్రతిభను గుర్తించిన జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి డాక్టర్ గ్లోరి యానెట్ సుష్మను ఆమె నివాసంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి యానెట్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి ఎంబీబీఎస్ సీటు సాధించి వైద్య విద్యలో రాణించడం సంగుపాలెం గ్రామానికి,పిట్టలవానిపాలెం మండలానికి,బాపట్ల జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుమారి సుష్మ మాట్లాడుతూ తన విద్యాభ్యాసం పూర్తయ్యాక గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడమే లక్ష్యమని వెల్లడించారు.

శ్మశాన స్థలం ఆక్రమణకు యత్నం

విశాలాంధ్ర -చీరాల : వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీ పరిధిలో పేదలకు కేటాయించిన స్మశాన స్థలాన్ని ఆక్రమిస్తున్న వ్యక్తిపై తక్షణ చర్యలు తీసుకోవాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్సీ) ప్రతినిధులు కోరారు.ఈ మేరకు డీబీఆర్సీ ఏరియా కోఆర్డినేటర్ వి.భగవాన్ దాస్,అక్కయ్యపాలెం మాజీ సర్పంచ్ జంగిలి రామారావు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో టీ.చంద్రశేఖర్ నాయుడుకు వినతిపత్రం సమర్పించారు.జంగిలి వెంకట కోటేశ్వరరావు కాలనీ,అబ్దుల్ కలాం కాలనీల ప్రజలతో కలిసి వారు మాట్లాడుతూ కాలనీలు ఏర్పడిన నాటి నుంచి స్మశాన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు.ఈ అంశాన్ని పలుమార్లు జిల్లా కలెక్టర్, శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లడంతో స్మశాన స్థలం కేటాయించాలని ఆదేశాలు జారీయ్యాయని చెప్పారు.దానికి అనుగుణంగా ఈ ఏడాది మార్చిలో అప్పటి తహసీల్దారు సర్వే నెంబర్ 736లో స్మశాన స్థలాన్ని కేటాయించి,హద్దులు చూపించారని వివరించారు.అప్పటి నుంచి కాలనీ ప్రజలు అదే ప్రాంతంలో దహన సంస్కారాలు నిర్వహించుకుంటున్నారని పేర్కొన్నారు.అయితే ఆవులు వెంకట్రావు అనే వ్యక్తి ఆ భూమి తనదని చెప్పుకుంటూ ఐరన్ ఫెన్సింగ్ కోసం సిమెంట్ రాళ్లు సిద్ధం చేసి నిర్మాణ పనులు చేపట్టేందుకు యత్నిస్తున్నాడని,ఇది పేదల హక్కులపై దాడిగా అభివర్ణించారు.తక్షణమే నిర్మాణ పనులను నిలిపివేసి,స్మశాన స్థలాన్ని రక్షించాలని వినతిపత్రంలో కోరారు.పేదలకు కేటాయించిన ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ దేవిడ్ రాజు,కాలనీ ప్రజలు దాసు అశోక్,బ్రహ్మయ్య పాల్గొన్నారు.

నిర్మాణ పనులు నిలిపివేయాలి : వినతిని పరిశీలించిన ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు స్పందిస్తూ,సంబంధిత స్థలాన్ని తక్షణమే పరిశీలించి అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను నిలిపివేయాలని అక్కయ్యపాలెం విఆర్ఓను ఆదేశించారు.పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని సూచించారు. పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

కుటుంబ కలహాలతో యువకుడి మృతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : కుటుంబ కలహాల నేపథ్యంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని రామసముద్రం ఎస్సీ కాలనీలో చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోట ప్రసన్న (24) కుటుంబ సభ్యులకు వివాదం జరిగింది.దీనితో మనస్తాపానికి గురైన ప్రసన్న ఇంట్లోకి వెళ్ళి ఫ్యాన్ కు ఉరి వేసుకున్నాడు.ఇది గమనించిన కుటుంబ సభ్యులు కొన ఊపిరితో వున్న ప్రసన్నను గ్రామస్థుల సహకారంతో వై పాలెం ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు.అక్కడి డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.కుటుంబ సభ్యుల ఇచిన పిర్యాదు మేరకు త్రిపురాంతకం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అనంతరం పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు.

గ్రామ సచివాలయంలో నెట్‌వర్క్ సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-సి ఎస్ పురం : కోయిలంపాడు గ్రామపంచాయతీ సచివాలయంలో నెట్వర్క్ సమస్య గురించి తన దృష్టికి తీసుకొని రాగా ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి అండ్ అండ్ మండల క్లస్టర్ ఇంచార్జ్ అయినా షేక్ రజబ్ భాష వెంటనే స్పందించి కొత్త ఎయిర్టెల్ వైఫై కనెక్షన్ నీ సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. సచివాలయ సిబ్బంది నెట్వర్క్ సమస్యను పరిష్కరించిన షేక్ రజ్జబ్ భాష గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేసుకో మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రుసుం ఖాజావలి, షేక్ హజరత్, షేక్ ఖలీల్, షేక్ చిన్న ఖాజావలి మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సరం వేడుకలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కనిగిరి : నూతన సంవత్సర వేడుకలలో భాగంగా హెచ్ఎం పాడు రోడ్డులో గల ఎకో ఫారెస్ట్ పార్కులో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించు వేడుకలకు కుటుంబ సమేతంగా కలసి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా 14వ వార్డు అధ్యక్షులు సద్గురు మూర్తి 17వ వార్డు అధ్యక్షులు పైడిమర్రి శ్రీనివాసులు, ఆహ్వానిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నట్లు సద్గురు మూర్తి శ్రీనివాసులు ప్రకటనలో తెలిపారు.

మార్కాపురం జిల్లా ఆమోదం చారిత్రాత్మక నిర్ణయం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : పశ్చిమ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్షల మేరకు మార్కాపురం జిల్లాకు నేడు క్యాబినెట్‌లో ఆమోదం తెలిపిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, కూటమి ప్రభుత్వానికి బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్న ప్రజల ఆకాంక్షను గత వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని డా. ఏలూరి గుర్తుచేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు విద్య, ఉపాధి అవకాశాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఇకపై మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పెద్దఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు రానున్నాయని, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పడి యువతకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పారిశ్రామిక అవకాశాలు అధికంగా ఉన్న దొనకొండ, కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలిపి ఉంటే బాగుండేదని ఆయన అన్నారు. నూతన జిల్లా ప్రక్రియ నిర్ణయం పశ్చిమ ప్రకాశం ప్రాంత అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి లకు డాక్టర్ ఏలూరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్కాపురం జిల్లా ఏర్పాటులో వారి పాత్ర మరువలేనిదని, ముఖ్యంగా కందుల నారాయణరెడ్డి నిరంతర కృషి ప్రశంసనీయమని అన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు పశ్చిమ ప్రకాశం ప్రజల ఆశలను నెరవేర్చిన చారిత్రాత్మక నిర్ణయమని డా. ఏలూరి అభివర్ణించారు.

ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సింగరాయకొండ : తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం చేస్తున్న కృషిని హృదయపూర్వకంగా అభినందించారు. సంఘాన్ని బలోపేతం చేసి భవిష్యత్తులో ఉపాధ్యాయులకు మరెన్నో ప్రయోజనాలు చేకూర్చేలా, విద్యా రంగ అభివృద్ధికి తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యా ప్రమాణాల పెంపు లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్‌ను విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ముందుకు తీసుకెళ్తున్నారని,వారి ఆశయాలకు అనుగుణంగా తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో విద్యా రంగం మరింత అభివృద్ధి సాధిస్తుందని, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం విశేష కృషి చేస్తున్నదని ఆయన తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి పూర్ణచంద్రరావు, అర్రిబోయిన రాంబాబు, బొట్లగుంట పూర్ణచంద్రరావు, ఆర్.ఎస్.ఎస్. మూర్తిలు పాల్గొన్నారు.

అత్యాశకు పోవద్దు.. అభాసుపాలు కావొద్దు

- తక్కువ ధరకు మొబైల్స్ కొనొద్దు
- జిల్లా వ్యాప్తంగా రూ.74.60 లక్షల విలువ గల 373 మొబైల్స్ రికవరీ
- బాధితులకు మొబైల్స్ అందించిన ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : తక్కువ ధరకే మొబైల్ ఫోన్ వస్తుందని అత్యాశకు పోయి అభాసుపాలు కావొద్దని ఎవరైనా ఎక్కువ విలువ గల మొబైల్ ఫోన్‌లను తక్కువ ధరకు సెకండ్ హ్యాండ్ రూపంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తే, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి ఫోన్లను కొనవద్దని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర హెచ్చరించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి రికవరీ చేయబడిన సుమారు రూ.74,60,000 లక్షల విలువ గల 373 మొబైల్ ఫోన్ లోను సోమవారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాధితులకు జిల్లా ఎస్పీ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత మన నిత్య జీవన విధానంలో మొబైల్ ఫోన్ అనేది ఒక భాగంగా మారిందన్నారు. మొబైల్ ఫోన్ పోతే దానిలో ఉన్న సమాచారం కోల్పోవడం జరుగుతుందన్నారు. మొబైల్ ఫోన్ యొక్క ప్రాధాన్యత దృష్టిలో ఉంచుకొని మిస్సింగ్ మొబైల్ ఫోన్లను ట్రేస్ చేయుటకు జిల్లాలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొబైల్ ట్రేసింగ్ ద్వారా గత 3 నెలల కాలంలో రూ.74,60,000 విలువ గల 373 మొబైల్ ఫోన్ లను రికవరీ చెయ్యడం జరిగిందన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వేగంగా మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తం రూ.7,17,80,000 విలువ కలిగిన 3301 మొబైల్ ఫోన్‌లను రికవరీ చేయడం జరిగిందన్నారు. ఈ మొబైల్ ఫోన్లను మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా గుర్తించి సంబంధిత బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. మొబైల్ ఫోన్‌లలో వ్యక్తిగత సమాచారంతో పాటు విలువైన డేటా నిల్వ ఉంచుకుంటున్నారన్నారు. అందువల్ల మొబైల్ ఫోన్ పోతే తిరిగి ఆ డేటాను రికవరీ చేయడం చాలా కష్టతరంగా ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు గత మూడు నెలల కాలంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గత 15 రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 253 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందన్నారు. కేవలం మూడు నెలల కాల వ్యవధిలోనే రూ.74,60,000 విలువ గల 373 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. నినిప్రజలు తమ మొబైల్ ఫోన్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒకవేళ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే, మొబైల్ యొక్క ఐఎంఈఐ నెంబర్లు, దానికి సంబంధించిన బిల్లుతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ పోర్టల్ లో స్వయంగా ఫిర్యాదు నమోదు చేయవచ్చునన్నారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఒకవేళ మీ సెల్ ఫోన్ ఎవరైనా చేతికి చిక్కినట్లయితే, వారు ఆ ఫోన్ ను ఉపయోగించి నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు, అందువల్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఎక్కువ విలువ గల మొబైల్ ఫోన్‌లను తక్కువ ధరకు సెకండ్ హ్యాండ్ రూపంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తే, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి ఫోన్లను కొనవద్దని సూచించారు. అలాగే ఎవరైనా అనుమానాస్పదంగా మొబైల్ ఫోన్లు అమ్మడానికి వస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఒకవేళ సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనాలని భావిస్తే తప్పనిసరిగా సక్రమమైన బిల్లును పరిశీలించిన తర్వాత మాత్రమే కొనాలని సూచించారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో దొరికిన మొబైల్ ఫోన్లను తీసుకుని వాడడం చేయరాదని, వాటిని స్థానికంగా పోలీసు స్టేషన్లలో అప్పగించాలని కోరారు.అధునాతన సాంకేతిక పరిజ్ఞాన్ని వినియోగించుకొని మూడు నెలలు కాలంలోనే రూ.74,60,000 విలువ గల 373 మొబైల్ ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు అందించడంలో విశేషాలు కృషి చేసిన ప్రత్యేక బృందాన్ని, జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

యోగ విద్య ఒక అద్భుతం: ఎమ్మెల్యే వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : యోగ విద్య ఒక అద్భుతమని,తరతరాలపాటు అజరామ రంగ నిలిచి ఉంటుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.గత మూడు రోజులుగా బాపట్ల జిల్లా జిల్లెల్లమూడిలో జరుగుతున్న జాతీయస్థాయి యోగాసన చాంపియన్‌షిప్ ముగింపు సభకు ముఖ్యఅతిథిగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ శరీరాన్ని వివిధ యోగా ఆసనాల భంగిమలకు తగినట్లుగా ధనుస్సు వలె అత్యంత సులువుగా వంచుతూ యోగ అభ్యాసకులు చేసిన ప్రదర్శన అద్భుతంగా ఉందని కొనియాడారు.భారతీయతలో యోగా కూడా అంతర్భాగమని,దేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ అలవాట్లు వివిధ జీవన శైలి,భిన్న సంస్కృతులు ఉన్న ప్రజలను ఒక వేదిక మీదకు తీసుకువచ్చిన మహత్తరశక్తి యోగ అని వ్యాఖ్యానించారు.జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచిన అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అదేవిధంగా పోటీలకు హాజరైన ప్రతి ఒక్కరూ తమ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.అబ్బురపరిచే రీతిలో,ఔరా అనిపించే స్థాయిలో వివిధ రాష్ట్రాలలోని విజేతలైన యోగ అభ్యాసకుల శాస్త్రీయ ఆసనాలను ప్రత్యేకించి కొనియాడారు. ప్రతి ఒక్కరూ యోగ పట్ల అపోహలను,అనుమానాలను తొలగించుకొని మంచి గురువు వద్ద శిక్షణ పొంది నిత్యం యోగ అభ్యాసం చేయాలని పిలుపునిచ్చారు.పశ్చిమ బెంగాల్‌కు చెందిన యువతి అనీషా భౌమిక్‌కు ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ షిప్ ట్రోఫీను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చేతుల మీదుగా అందజేశారు. మూడు రోజులపాటు పండుగ వాతావరణంలో యోగా ఛాంపియన్షిప్-2025కు పోటీలకు ఆతిథ్యం ఇచ్చి ఆదరించిన జిల్లెల్లమూడి విశ్వజనని పరిషత్ యాజమాన్యాన్ని అభినందించారు.పరిషత్తు అందించిన సేవలు,సహాయ సహకారాలు ఎంతో ప్రశంసనీయమని దీనికి కారకులైన ప్రతి ఒక్కరినీ పేరుపేరునా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ యోగ ఫెడరేషన్ అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ పురోహిత్,ప్రధాన కార్యదర్శి మృణాల చక్రవర్తి,ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్ అధ్యక్షులు కూన కృష్ణదేవరాయులు,చైర్మన్ కళ్ళం హరినాధ రెడ్డి,ప్రధాన కార్యదర్శి అల్లాడి రవికుమార్,వివేక సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ,ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, అసోసియేషన్ కో-ఆర్డినేటర్ శ్రీమన్నారాయణ, సభ్యులు శీలం శ్రీనివాసరావు,యార్లగడ్డ లక్ష్మీనారాయణ రెడ్డి నాగరాజు,వీరభద్రయ్య,ఇమ్మడిశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లాలో తగ్గిన క్రైం ... పెరిగిన రికవరీ

- మహిళల భద్రత, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి
- ప్రాపర్టీ కేసుల్లో రూ.3.62 కోట్ల రికవరీ
- 35 శాతం తగ్గిన ఫోక్సో కేసులు
- కోర్టుల్లో 1319 మందికి జైలు శిక్షలు
- నేర నియంత్రణలో భాగంగా 10,833 డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ కేసుల నమోదు
- వార్షిక నేర నివేదికలో ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో గతేడాదితో పోలిస్తే క్రైమ్ రేట్ తగ్గి రికవరీ రేటు పెరిగింది.బాపట్ల జిల్లా వార్షిక నేర నివేదిక పై స్థానిక జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మీడియాతో 2025 సంవత్సరానికి సంబంధించిన నేరాలు, వాటి పురోగతి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య అంశాలైన మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం మరింత దృష్టి సారించిందని తెలిపారు.2025 సంవత్సరంలో బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు రక్షణ కల్పించడం, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు, మహిళల రక్షణలో ముఖ్యమైన పాత్ర పోషించిందన్నారు. దీనికి ప్రధాన కారణం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడమేనని తెలిపారు.వ్యవస్థను బలోపేతం చేయడం, రౌడీలకు కౌన్సిలింగ్ నిర్వహించడం, గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, మండలస్థాయి అధికారులతో పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించడం, నేరాలు నమోదు అయిన వెంటనే వేగవంతమైన దర్యాప్తు చేసి చార్జ్‌షీట్లు దాఖలు చేయడం, రౌడీల కదలికలపై సమీక్షలు నిర్వహించడం వంటివి చేపట్టామన్నారు.ప్రభుత్వ ప్రాధాన్య అంశాలైన మహిళల భద్రత, రోడ్డు భద్రత, గంజాయి నిర్మూలన, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాల వినియోగం, బైండోవర్ కేసులు, కౌన్సిలింగ్, చెడు నడత కలిగిన వారిపై నిఘా కారణంగా నేరాల తీవ్రత తగ్గిందన్నారు.2025 సంవత్సరంలో మహిళలపై జరిగే నేరాలు గతేడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గాయని, మహిళల భద్రత కోసం 5 ప్రత్యేక శక్తి బృందాలను ఏర్పాటు చేసి 2611 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు 66,000 పైగా శక్తి యాప్ డౌన్‌లోడ్లు జరిగాయని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం 9 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వారికి శిక్షణ అందించామని, ఈ బృందాల్లో హైవే పోలీసులు, రవాణా శాఖ అధికారులు, టోల్ ప్లాజా సిబ్బంది సంయుక్తంగా పనిచేస్తూ అవగాహన, ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రతి శనివారం “నో యాక్సిడెంట్ డే”గా 19 పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిర్వహిస్తున్నామని తెలిపారు.నినిహెల్మెట్ అవసరంపై 640 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, కర్నూలు బస్సు ప్రమాదం తర్వాత ట్రావెల్స్ బస్సులు, భారీ వాహనాలపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. అవసరమైతే డ్రైవర్లతో పాటు యాజమాన్యాలపై కూడా కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు.సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక బృందాలతో పనిచేస్తూ, డిజిటల్ అరెస్ట్, ఫేక్ వెబ్‌సైట్ల ద్వారా మోసాలకు పాల్పడిన నిందితులను ఇతర రాష్ట్రాల్లో అరెస్టు చేశామని తెలిపారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచి, ట్రయల్ మానిటరింగ్ ద్వారా నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. 13 కేసుల్లో కఠిన శిక్షలు విధించగా, 7 కేసుల్లో జీవిత ఖైదు, 2 కేసుల్లో 20 సంవత్సరాల జైలు శిక్షలు విధించారని చెప్పారు. గంజాయి వినియోగం, రవాణా నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టామని, 228 మంది వినియోగదారులపై కేసులు నమోదు చేశామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.నినిమొంత తుఫాను సమయంలో జిల్లా పోలీస్ యంత్రాంగం రాత్రింబవళ్ళు విధులు నిర్వహించి ప్రజల ప్రాణాలను కాపాడిందని, రిహాబిలిటేషన్ సెంటర్ల నిర్వహణ, చెట్లు, విద్యుత్ స్తంభాల తొలగింపులో అద్భుతంగా స్పందించారని వివరించారు.2025 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నేర నివేదికను పీపీటి ద్వారా 2024తో పోల్చి వివరించారు.2025లో 5285 కేసులు నమోదు కాగా, ఇది గతేడాదితో పోలిస్తే 15 శాతం తగ్గుదల, తీవ్ర నేరాలు 19శాతం, దొంగతనాలు 7శాతం తగ్గాయన్నారు. దొంగిలించబడిన ప్రాపర్టీలో 68శాతం రికవరీ సాధించామని తెలిపారు. పోక్సో కేసులు 30శాతం సైబర్ నేరాలు 37 శాతం తగ్గాయన్నారు.కోర్టు పరిష్కారాల్లో 199 శాతం పురోగతి సాధించామని 1319 మందికి జైలు శిక్ష విచ్చే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో రూ.3.62 కోట్ల రికవరీ చేయడంతో పాటు, ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో రూ.40 లక్షల విలువైన 60 బైకులను రికవరీ చేసి ముద్దాయిలను జైలుకు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, రేపల్లె డీఎస్పీ ఎ.శ్రీనివాసరావు, చీరాల డీఎస్పీ ఎండి.మోయిన్, జిల్లాలోని పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

ఎస్సై వేమనపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆర్యవైశ్యుల సంఘం

విశాలాంధ్ర - పొదిలి : స్థానిక ఎరువుల వ్యాపారి అవినాష్ పై ఇటీవల యస్సై వేమన చేసిన దాడిని నిరసిస్తూ పొదిలి పట్టణంలో సోమవారం దుకాణాలు అన్నీ స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌ను ఆర్యవైశ్య సంఘం పాటించడం జరిగింది. పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాల సమీపము వద్ద మహాత్మా గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి బంద్‌ను ప్రారంభించడం జరిగింది. భారీ ఎత్తున వ్యాపారులు అందరు కలిసి ర్యాలీగా బయలుదేరి స్థానిక ఇచ్చిన బస్టాండ్ వద్ద వరకు వెళ్లి అక్కడి నుండి పెద్ద బస్టాండు చేరుకుని అక్కడ నిరసన వ్యక్తం చేశారు. మరల ర్యాలీగా తిరిగి బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్ళడం జరిగింది. అక్కడ డిప్యూటీ తహసీల్దార్ సాజిదాకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గునుపూడి భాస్కరరావు గొనుపూడి మధు గొల్లపూడి మాధవి సోమిశెట్టి శ్రీదేవి నాయకులు వ్యాపారులు పాల్గొన్నారు.

వెంకట సుధాకర్‌కు నివాళులు

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని చందలూరు గ్రామంకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు పెంట్యాల వెంకట సుధాకర్ అనారోగ్యంతో గత వారం చనిపోగా సోమవారం సుధాకర్ పెద్ద కర్మకు అద్దంకి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్ హాజరై వెంకట సుధాకర్ చిత్ర పటానికి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట రాష్ట్ర వైఎస్ఆర్సీపీ బూత్ కమిటీ జాయింట్ సెక్రటరీ పులికం కోటిరెడ్డి,స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

నాగేశ్వరరావుకు మాతృవియోగం

విశాలాంధ్ర - చీరాల : చీరాల ఎల్ఐసి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న భూపతి నాగేశ్వరరావుకు మాతృవియోగం తీరని లోటుగా మారింది.ఆయన మాతృమూర్తి భూపతి వెంకాయమ్మ అనారోగ్య సమస్యలు, వయోభారంతో సోమవారం కన్నుమూశారు.ఈ విషాద వార్త తెలుసుకున్న చీరాల ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ రమేష్ బాబు,యూనియన్ నాయకులు టి.విజయ్ కుమార్‌తో పాటు కార్యాలయ సిబ్బంది భూపతి నాగేశ్వరరావును పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఎల్ఐసి కుటుంబంలో ఒకరిగా గుర్తింపు పొందిన భూపతి నాగేశ్వరరావు దివ్యాంగ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా సేవలందిస్తున్నారు. బ్రాంచ్ మేనేజర్ రమేష్‌బాబు మాట్లాడుతూ భూపతి వెంకాయమ్మ మృతి బాధాకరం అన్నారు. భూపతి వెంకాయమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, భూపతి నాగేశ్వరరావు కుటుంబానికి ఈ దుఖాన్ని భరించే శక్తి ఇవ్వాలని ఎల్ఐసి కుటుంబం ఆకాంక్షించింది.

వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - అమృతలూరు : ధనుర్మాసం సందర్భంగా అమృతనిలూరు వేణుగోపాల దేవస్థానంలో పూజలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా స్వామివారికి అభిషేకం, పలురకాల పుష్పాలతో విశేష అలంకరణ చేశారు. గోదాదేవి,రంగనాయకస్వామి పూజలు జరిపారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

వందరోజుల కార్యచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర-పీసీపల్లి : వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ఏర్పాట్లులో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు ఈనెల 6 నుంచి వంద రోజుల అకడమిక్ ప్రణాళికను పటిష్టంగా నిర్వహించాలని ఎంపీడీవో జీవీ కృష్ణారావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ రాజబాబు ఆదేశాల మేరకు పీసీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

31న పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర- వెలిగండ్ల : జనవరి ఒకటో తేదీ పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఒకటవ తేదీ నూతన సంవత్సరం కావడంతో ఒకరోజు ముందు ఈనెల 31వ తేదీ బుధవారం పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిరెడ్డి ఆర్. గంగాధర్ సోమవారం తెలిపారు.

ఫొటోలు కస్టమర్లకు అందజేయాలి

విశాలాంధ్ర-టంగుటూరు : ప్రతి ఒక్కరు త్వరగా కెమెరాలో తీసిన ఫోటోస్ వీలైనంత త్వరగా కస్టమర్లకు అందజేయాలని ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ యూనియన్ అధ్యక్షులు చుండి రమేష్ అన్నారు. సోమవారం స్థానిక రమేష్ స్టూడియోలో భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ సస్యలు ఏమున్నాయో తెలుసుకొని వాటిని ఎలా పరిష్కరించుకోవాలనే అంశంపై చర్చించడం జరిగింది.యూనియన్‌కు ప్రైమ్‌ల్యాబ్ తరపున క్యాలెండర్ డిస్ట్రిబ్యూషన్ ప్రైమ్‌బ్లాక్ షరీఫ్ క్యాలెండర్‌ను ఉచితంగా ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.